

# సంపాద

# శుక్రవారంకథ

INSTAPDF.IN

# సంపాద సుక్రవరం కథ

ఒక బ్రాహ్మణునకు ఏడుగురు కొడుకులు కలరు, వారందరికి వివాహాలు అయి భార్యలు కాపురమునకు వచ్చుటచే వేరింట కాపురములు చేయుచుండిరి. ఒకనాడు ప్రొద్దుట శుక్రవారపు మహాలక్ష్మి సంచారము చేయుచూ, ఆబ్రాహ్మణుని కోడళ్ళ ఇళ్లకు వెళ్లెను.

ఒక కోడలు ప్రొద్దుటే పిల్లలకు భోజనం పెట్టి తానుకూడా తినుచుండెను. ఇంకొక కోడలు పాచి వాకిలిలో పేడ వేసుకొనుచుండెను. వేరొక కోడలు పాత గుడ్డలను పట్టుచుండెను. మరొక కోడలు పాచి వాకిలిలో వడ్లు దంపుచుండెను. వేరొక కోడలు

INSTAPDF.IN

పాచివాకిలియందే పిల్లలకు తలంటి, తానుకూడా తలంటుకొనెను. ఇట్లా ఆరుగురు కోడళ్లు చేయుటను చూచి శుక్రవారపు మహాలక్ష్మి వారి ఇళ్లకు వెళ్లక, పెద్ద కోడలి ఇంటికే వచ్చెను. ఆమె ఇల్లు అలుకుకొని వాకిట కల్లాపు చల్లి, స్నానము చేసి, పసుపు రాసుకొని, బొట్టు పెట్టుకొని, కట్టుకున్న బట్ట భర్తకు ఇచ్చి తాను తలుపు వెనుక కూర్చొండెను. అక్కడగల శుభ్రతకు మెచ్చుకొని, శుక్రవారపు మహాలక్ష్మి అరుగుమీద కూర్చొని “అమ్మాయీ బయటికి ఒకసారి రమ్ము అనెను”.

లోపలినుండి పెద్ద కోడలు నేను వచ్చుటకు వీలులేదు. మేము చాలా బీదవాళ్లము. మాకు ఒకటే

INSTAPDF.IN

బట్ట అగుటచే, దానిని నా భర్తకిచ్చి ఆయనను యాయావారమునకు పంపినాను. వారు వచ్చువరకు నేను ఇట్లే వుండెదనని చెప్పెను. అప్పుడు శుక్రవారపు మహాలక్ష్మి తనబట్టలో సగము ఆమెకు కట్టబెట్టి, తనకొక సోలెడు బియ్యము వార్చిపెట్టమని కోరెను. అందులకు ఆ ఇల్లాలు నొచ్చుకొని, తన భర్త వచ్చువరకు యింట బియ్యము వుండవని చెప్పెను. ఆప్పుడు ఆమె, శుక్రవారపు మహాలక్ష్మి మా యింటికి వచ్చినది, ఆమెకు ఇవి కావలెనని, వర్తకులకు చెప్పి, కావలసినవి తెచ్చుకో అని చెప్పి ఆ బ్రాహ్మణిని పంపెను. ఆమె కోమటి ఇంటికి వెళ్లి, తన ఇంటికి శుక్రవారపు మహాలక్ష్మి వచ్చినది అని చెప్పి, పప్పూ, బియ్యము మున్నగు వంటకు కావలసిన

INSTAPDF.IN

పదార్ధములని యిమ్మని కోరగా, అతడు వాటినన్నిటినీ ఇచ్చెను.

తరువాత ఆమె అట్లే చెప్పి తెలికల వాని ఇంటిదగ్గర తెలగ పిండిని, నూనెను, కంచరి ఇంటిదగ్గర పాత్ర సామాగ్రిని, సాలివాని ఇంటిదగ్గర బట్టలను తీసుకొని ఇంటికి వెళ్ళి నాలుగు పిండివంటలతో, ఆవకాయ పచ్చళ్ళతో శుక్రవారపు మహాలక్ష్మికి వడ్డించెను. అంతలో ఆమె భర్త ఎడమూట, పెద్దమూటలతో సంతోషముగా ఇంటికి వచ్చెను. ఆ దినమున, అతనికి సంతృప్తిగా యాయావారము దొరికెను. అతనికి ఆమె భోజనము వడ్డించగా, దానిని భుజించి, అతడు యివి ఎట్లు వచ్చెను అని అడిగెను.

INSTAPDF.IN

ఆమె తమ గృహమునకు శుక్రవారపు మహాలక్ష్మి వచ్చెనని చెప్పెను. అంతలో శుక్రవారపు మహాలక్ష్మి తాను వెళ్ళెదనని చెప్పగా, ఆమెను ఆ రాత్రి భోజనము చేసి వెళ్లవలసినదిగా కోరెను. అప్పుడు ఆమె ఆ రాత్రి భోజనము చేసి వెళ్లెదననెను. అప్పుడు ఆ బ్రాహ్మణి, అమ్మా, యింత చీకటిలో ఎట్లు వెళ్ళగలవు, రేపటి దినమున వెళ్ళవచ్చును అనెను. అందులకు ఆమె సమ్మతించి నిద్రపోయి, కొంత రాత్రికి లేచి తనకు కడుపు నొప్పిగా వున్నదని తెలిపి, వెలుపలికి వెళ్లి వచ్చెదనని చెప్పెను.

INSTAPDF.IN

అందులకు ఆ బ్రాహ్మణి, చీకటిలో వీధిలోకి వెళ్ళవద్దని, ఆమూల కూర్చొమనెను. మహాలక్ష్మి అట్లే

నాలుగు మూలలందు కూర్చొని, తెల్లవారు వేళకు మాయమై పోయెను. ఆ బ్రాహ్మణి నిద్ర మేలుకొనగానే, ఇల్లు బాగుచేయుటకు చీపురు తీసుకొని గది మూలలను చూచెను.

నాలుగు మూలలందు నాలుగు బంగారు కుప్పలు వుండుట చూచి, ఆమె మహదానందము పొంది, భర్తకు ఆ విషయము చెప్పెను. అతడు మహాలక్ష్మికి తమపై గల దయను తలచి, భార్యతో సంపద శుక్రవారము నోమును నోమించి, భాగ్యములలో పడి భక్తిని విడువక సంతోషముగా వుండెను.

INSTAPDF.IN

**ఉధ్యాపనము:** ప్రతి శుక్రవారము ఉదయమే స్నానము చేసి, లక్ష్మిని కొలిచి, ఒంటిపూట భోజనము చేయవలెను. అట్లు ఐదేండ్లు అయిన తరువాత, ఒక శుక్రవారమునాడు, ఐదుగురు పేరంటాళ్లకు, తలంటి నీళ్ళుపోసి, భోజనము పెట్టి, ఐదు రవిక గుడ్డలు దక్షిణ తాంబూలాలతో యివ్వవలయును. పద్ధతి తప్పినను, ఫలము తప్పదు.

INSTAPDF.IN